చిహ్నం
(బీమా సంస్థ పేరు)

చిహ్నం
(బ్యాంకు పేరు)

# ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన

**అంగీకార మరియు ప్రకటన పత్రం**

(నమోదుకు అనుమతించబడిన కాలవ్యవధిలో పథకంలో సభ్యులుగా చేరువారు పూర్తి చేయవలెను)

ఏజెన్సీ / బిసికోడ్

పొదుపు ఖాతా సం | | | | | | | | | | | | | | | | |

పథకంలో చేరిన తేదీ : 1 జూన్ / జులై / ఆగష్టు / సెప్టెంబర్, 2015

| | |
|---|---|
| 1. పూర్తిపేరు | 5. మొబైల్ / సంప్రదించటానికి నెంబరు |
| 2. చిరునామా | 6. ఆధార్ నెంబరు ఉంటే |
| 3. పుట్టిన తేదీ (కెవైసీ ప్రకారం) రోజు / నెల / సంవత్సరం | 7. ఏదైనా వైకల్యం ఉందా? ఉంటే వివరాలు |
| 4. ఈమెయిల్ ఐడి | 8. నామనిర్దిష్ట వ్యక్తి (నామినీ) పేరు, చిరునామా, మరియు వారితో ఉన్న బంధుత్వం |
| 9. సంరక్షకుని పేరు, చిరునామా, నామా నిర్ధిష్ట వ్యక్తి (నామినీ) మైనర్ అయితే | |

- పై బ్యాంకు మాస్టర్ పాలసీ హోల్డర్‌గా నిర్వహించే "ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన"లో చేరడానికి అంగీకరిస్తున్నాను.
- మీ బ్యాంకులో ఉన్న నా పొదుపు ఖాతానుంచి రూ. 12/- (పన్నెండు రూపాయలు మాత్రమే), ఒకవేళ సేవాపన్ను ఉంటే దానితో కలిపి బీమా పథకంలో చేరుటకు ప్రీమియంగా చెల్లించడానికి మీకు ఈ రోజు అధికారమిస్తున్నాను. దీనిని ప్రతి సంవత్సరము మే 31వ తేదీలోపుగాని, ఆ తేదీన గాని నేను వద్దని సూచించేవరకు చెల్లించవచ్చు (వర్తించనవి కొట్టెయ్యండి). ఈ ప్రీమియం పన్నెండు రూపాయలను లేదా పథకంలో ఇది సవరించబడితే నాకు వెంటనే సమాచారమిచ్చి అటువంటి మొత్తాన్ని నాఖాతానుంచి మీరు చెల్లించవచ్చు.
- నేను మృతి చెందితే ఈ పథకం క్రింద లభించే ప్రయోజనాలు పైన చెప్పిన నామినీకి చెందాలని ప్రతిపాదిస్తున్నాను. ఒకవేళ నామినీకి 18 ఏళ్ళురాకముందు నేను మృతి చెందితే పథకం ద్వారా లభించే ప్రయోజనాలు ఇవ్వడానికి పైన తెలిపిన చట్టపరమైన సంరక్షకుడుని నియమిస్తున్నాను.
- మరే పొదుపు ఖాతాలోను నాకు ప్రధానమంత్రి సురక్ష యోజనలో బీమాలేదని తెలియచేస్తున్నాను. ఒకవేళ అటువంటిది ఉన్నట్లయితే, ప్రీమియం వాపసు చెల్లించనవసరం లేదు మరియు క్లెయింలు చెల్లించనవసరం లేదు.
- పథకంలో చేరిన తేదీ తర్వాతి నెల మొదటి తేదీ నుంచి బీమా వర్తింపుకు అంగీకరిస్తున్నాను.
- మాస్టర్ పాలసీ అమలయ్యే తేదీ తర్వాత పథకంలో చేరినా పూర్తి ప్రీమియం కట్టుటకు అంగీకరిస్తున్నాను.
- ప్రీమియం సక్రమంగా చెల్లిస్తూ వార్షిక పునరుద్దరణ తేదీనాటికి నాకు 70 ఏళ్ళ వయస్సు వచ్చేవరకూ పథకంలో సభ్యత్వం కొనసాగించడానికి అంగీకరిస్తున్నాను.
- పై పథకంలోని నియమనిబంధనలకు కట్టుబడి ఉంటానని అంగీకరిస్తున్నాను.

ప్రధానమంత్రి సురక్షబీమా యోజనలో నా నమోదు వివరాలను బ్యాంకు వారు అవసరమైన విధంగా ..........................................................................................(బీమా కంపెనీ పేరు)వారికి తెలియజేయడానికి అంగీకరిస్తున్నాను.

పైన తెలిపిన విషయాలన్నీ వాస్తవమైనవని, ఈ వివరాల ఆధారంగా పై పథకంలో చేరానని, పైన తెలిపిన సమాచారం అబద్ధమని తేలితే, ఈ పథకంలో నా సభ్యత్వం రద్దు చేయవచ్చని తెలియజేస్తున్నాను.

తేదీ

ఖాతాదారు సంతకం

సంతకం సరిచూసుకొనబడినది

తనిఖీ చేసిన బ్యాంకు అధికారి సంతకం

## రశీదు మరియు బీమా ధ్రువపత్రం

ప్రధానమంత్రి సురక్ష బీమా పథకంలో .......................................................................బీమా కంపెనీ వారి ................................................ మాస్టర్ పాలసీ నంబరు ద్వారా చేరుటకు మా బ్యాంకులో ............................................................................................ ఆధార్ నంబరుతో (లభ్యమైతే) అనుసంధానించబడిన ..................................................... నెం. పొదుపుఖాతా కలిగిన శ్రీ / శ్రీమతి .............................................................................................. నుంచి "అంగీకార మరియు ప్రకటన పత్రం" మరియు సదరు ఖాతానుంచి 'ఆటో డెబిట్ అధీకృత పత్రం' తీసుకున్నాము. ఖాతాదారు అందించిన సమాచారం వాస్తవాల ఆధారంగా మరియు ప్రీమియం చెల్లింపు ననుసరించి పథకం నిబంధనలకు లోబడి బీమా రక్షణ వర్తిస్తుంది.

**సీల్ మరియు అధీకృత బ్యాంకు అధికారి సంతకం**

---

## ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన నియమాలు

**పథకం వివరాలు :**

ఈ ప్రమాద బీమా పథకం ఒక ఏడాది కాలానికి వర్తిస్తుంది. ప్రతి సంవత్సరం పునరుద్ధరించుకోవచ్చు. ఈ పథకంలో బీమా రక్షణ ప్రమాదం కారణంగా సంభవించే హఠాన్మరణానికి గాని, అంగవైకల్యానికి గాని వర్తిస్తుంది. ప్రభుత్వరంగ సాధారణ బీమా కంపెనీలు (పిఎస్‌జిఐసిలు) మరియు అవసరమైన అనుమతులను పొంది, ఒకే విధమైన షరతులతో ఈ పథకాన్ని అందించే ఇతర సాధారణ బీమా కంపెనీలు బ్యాంకుతో అనుసంధానమై ఈ పథకాన్ని అమలు చేస్తాయి. బ్యాంకులు తమ ఖాతాదారుల కోసం ఈ పథకాన్ని అందించుటకు ఏ బీమా కంపెనీ భాగస్వామ్యంతోనైనా నిర్వహించుటకు స్వేచ్ఛ కలిగి ఉన్నాయి.

**పథకం వర్తింపు :**

ఈ పథకం అమలు చేసే బ్యాంకులో పొదుపు ఖాతా ఉన్న 18సం॥ నుంచి 70సం॥ల మధ్య వయస్సు కలిగిన ఖాతాదారులందరికీ ఇది వర్తిస్తుంది. ఒకే బ్యాంకులో కాని, ఇతర బ్యాంకుల్లో కాని ఒక వ్యక్తికి ఎక్కువ పొదుపు ఖాతాలున్నచో, ఒకే ఖాతా ద్వారా మాత్రమే ఈ పథకంలో చేరవచ్చు. బ్యాంకు ఖాతాకు ఆధార్ కార్డు ప్రాథమిక కెవైసిగా ఉంటుంది.

**నమోదు విధానం / కాలవ్యవధి :**

బీమా రక్షణ ఒక ఏడాదికి వర్తిస్తుంది. రక్షణ కాలవ్యవధి జూన్ 1వ తేదీనుంచి మే 31తేదీవరకు ఉంటుంది. ప్రతి సంవత్సరము మే 31వ తేదీన నిర్దేశిత దరఖాస్తును సమర్పించి పథకంలో చేరవచ్చు / పొదుపు ఖాతానుంచి ఆటో డెబిట్ ద్వారా ప్రీమియం చెల్లింపు చేయవచ్చు. నమోదు కావడానికి మొదటి ఏడాది ఆగష్టు 31, 2015 వరకు వ్యవధి ఉంటుంది. పథకం ప్రవేశపెట్టిన తొలిఏడాది భారత ప్రభుత్వం మరో మూడునెలల పాటు అంటే నవంబరు 30, 2015 వరకు నమోదుకు అవకాశం ఇవ్వవచ్చు. వార్షిక ప్రీమియంను చెల్లించి ప్రత్యేక నియమ నింబంధనలకు లోబడి ఈ పథకంలో చేరవచ్చు. గత అనుభవాల దృష్ట్యా షరతులు, నిబంధనలు పునర్వ్యవస్థీకరిస్తూ పథకం కొనసాగింపుకులోబడి ఖాతాదారులు పథకంలో చేరడానికి కాలపరిమితి లేని / దీర్ఘకాలిక అంగీకారాన్ని / ఆటో డెబిట్ అధికారాన్ని బ్యాంక్ కు ఇవ్వవచ్చు.

ఈ పథకం నుంచి ఎప్పుడైనా వైదొలగిన వ్యక్తులు పై పద్ధతిలో మళ్ళీ ఈ పథకంలో చేరవచ్చు. పథకం కొనసాగుతున్నప్పుడు ప్రతియేడాది అర్హులైన కొత్తవారు చేరవచ్చు. అలాగే ప్రస్తుతం అర్హత ఉండి ఇదివరకు పథకంలో చేరనివారు కూడా ఈ పథకంలో భవిష్యత్తులో చేరవచ్చు.

**ప్రయోజనాలు : కింది పట్టికలో ఇచ్చిన విధంగా ఉంటాయి.**

| ప్రయోజనాల పట్టిక | బీమా మొత్తం |
|---|---|
| ఎ) మృతి | రు. 2 లక్షలు |
| బి) రెండు కళ్ళు గాని రెండు చేతులుగాని, రెండు పాదాలు గాని పూర్తిగా నష్టపోయినా ఒక కన్ను పూర్తిగా చూపుకోల్పోయి మరియు చేయి లేదా పాదం పనిచేయకపోయినా | రు. 2 లక్షలు |
| సి) ఒక కన్ను లేదా ఒక చెయ్యి లేదా పాదం పూర్తిగా పని చేయకపోయినప్పుడు | రు. 1 లక్ష |

**ప్రీమియం :**

ఒక వ్యక్తికి ఏడాదికి రూ. 12/- ఈ పథకం కింద వార్షిక బీమా రక్షణ కాలానికి ఒకేసారి జూన్ 1వ తేదీనగాని, అంతకు ముందుగాని, బ్యాంకు ఖాతానుంచి ఖాతాదారు చెల్లించవలసిన ప్రీమియంను ఆటో డెబిట్ పద్ధతిలో వసూలు చేస్తారు. అయితే ఆటో డెబిట్ జూన్ 1 తరువాత జరిగితే ఆ తరువాతి నెల 1వ తేదినుంచి బీమా రక్షణ వర్తిస్తుంది.

వార్షిక క్లెయింల అనుభవం దృష్ట్యా ప్రీమియంను సమీక్షిస్తారు. అయితే అనుకోని విపత్కర పరిస్థితులు ఎదురైతే తప్ప మొదటి మూడేళ్ళలో ప్రీమియంను పెంచకుండా ఉంచటానికి కృషి జరుగుతుంది.

**అర్హత షరతులు :**

భాగస్వామ్య బ్యాంకులో 18సం॥ నుంచి (పూర్తియిన) 70సం॥ (పుట్టిన రోజు సమీపంలో ఉన్నవారు)మధ్య వయస్సు ఉన్న పొదుపు ఖాతాదార్లు ఆటోడెబిట్‌ను అంగీకరించి పై విధానంలో పథకంలో చేరవచ్చు.

**మాస్టర్ పాలసీ హెూల్డర్ :**

పాల్గొనే ఖాతాదారులందరి తరపున ప్రాతినిధ్య బ్యాంకు మాస్టర్ పాలసీహెూల్డర్‌గా ఉంటుంది. పథకంలో పాల్గొనే బ్యాంకులతో సంప్రదించి సంబంధిత సాధారణ బీమా కంపెనీ సరళంగా, ఖాతాదారుకు సౌకర్యంగా ఉండే విధమైన పథక నిర్వహణ మరియు క్లెయిం పరిష్కార ప్రక్రియలను రూపొందిస్తుంది.

**బీమా రక్షణ ముగింపు :**

సభ్యులకు క్రింది సందర్భాలలో ప్రమాద బీమా రక్షణ ఉండదు మరియు ఎటువంటి ప్రయోజనాన్ని చెల్లించడం జరగదు.

1. 70సం॥ వయస్సు నిండినపుడు (పుట్టిన రోజుకు దగ్గర వయస్సు)
2) బ్యాంకు ఖాతా మూసేసినప్పుడు, లేదా బీమాను కొనసాగించడానికి తగినంత సొమ్ము బ్యాంకుఖాతాలో లేనప్పుడు
3) సభ్యుడికి ఒక ఖాతాకన్న ఎక్కువ ఖాతాలుండి, బీమా కంపెనీకి ప్రీమియంలు చెల్లించినా బీమా ఒక ఖాతాకు మాత్రమే వర్తిస్తుంది. అదనంగా కట్టిన ప్రీమియం తిరిగి ఇవ్వబడదు.
4) ప్రీమియం చెల్లించాల్సిన గడువు రోజు తగినంత మొత్తాన్ని ఖాతాలో ఉంచనందువల్ల (లేదా) ఇతర సాంకేతిక మరియు పరిపాలనా కారణాల వల్ల, పథకం వర్తింపు ఆగిపోతే, వార్షిక ప్రీమియం మొత్తాన్ని చెల్లించి, విధించిన షరతులకు లోబడి బీమా రక్షణ పునరుద్ధరించుకొనవచ్చు. ఈ కాలంలో బీమా రక్షణ ఉండదు. బీమా రక్షణ పునరుద్ధరించడం పూర్తిగా బీమా కంపెనీ నిర్ణయానికి లోబడి ఉంటుంది.
5) ఆటో డెబిట్ అవకాశం ఇచ్చిన నెలలోనే అంటే ప్రతి సంవత్సరం మే నెలలో, ప్రీమియం మొత్తాన్ని ఖాతానుంచి తీసి, అదే నెలలో బీమా కంపెనీకి భాగస్వామ్య బ్యాంకు చెల్లిస్తుంది.

**పరిపాలనా నిర్వహణ :**

పై షరతులకు లోబడి బీమా కంపెనీ నిర్దేశించిన ప్రామాణిక విధానంలో పథకాన్ని నిర్వహించడం జరుగుతుంది. గణాంక చలన ప్రక్రియ మరియు గణాంక నమూనా ప్రత్యేకంగా తెలియజేయబడతాయి.

ఆటోడెబిట్ ప్రక్రియ ద్వారా నిర్దేశిత సమయంలో ఖాతాదారులు చెల్లించాల్సిన వార్షిక ప్రీమియంను వసూలు చేసి బీమా సంస్థకు చెల్లించవలసిన బాధ్యత భాగస్వామ్య బ్యాంకుదే.

నమోదు పత్రం / ఆటో డెబిట్‌కు అంగీకరించిన నిర్దేశిత పత్రం (ఆథరైజేషన్) ను భాగస్వామ్య బ్యాంకు తనదగ్గర ఉంచుకోవాలి. క్లెయిం సమయంలో బీమా కంపెనీ వీటిని అడిగే అవకాశం ఉంది. బీమా కంపెనీ ఏ సమయంలోనైనా ఈ పత్రాలను అడిగే అధికారం కలిగిఉంది.

రశీదు పత్రాన్ని రశీదు మరియు బీమా ధ్రువీకరణ పత్రంగా పరిగణించవచ్చు.

పథకం అమలు తీరు మరియు అనుభవాలను దృష్టిలో ఉంచుకుని ప్రతి సంవత్సరం పథకంలో అవసరమైన మార్పులు చేపడతారు.

**ప్రీమియం పంపకం :**

1. బీమా సంస్థకు చెల్లించే వార్షిక ప్రీమియం ఒక సభ్యుడికి ఏడాదికి రూ. 10/-
2. బిసి / మైక్రో / కార్పొరేట్ / ఏజెంటుకు ఖర్చుల చెల్లింపు ఒక సభ్యుడికి ఏడాదికి రూ. 1/-
3. పాల్గొనే బ్యాంకుకు నిర్వహణ ఖర్చు నిమిత్తం చెల్లింపు : ఏడాదికి ఒక సభ్యుడికి రూ. 1/-

పథకం ప్రారంభించుటకు ప్రతిపాదిత తేదీ జూన్ 1, 2015. తదుపరి ప్రతి సంవత్సరం వార్షిక పునరుద్ధరణ తేదీ జూన్ 1 వ తేది. పరిస్థితులను బట్టి భవిష్యత్తులో వార్షిక పునరుద్ధరణ తేదీకి ముందుగా అవసరమైతే ఈ పథకాన్ని నిలిపివేయవచ్చును.